అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people

## పాత వాటర్ ట్యాంక్‌పై గుర్తుతెలియని అస్థిపంజరం

- పల్లెల్లో కలకలం

సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్న వీడియోలు

ఆందోళనలో గ్రామస్తులు

05



శుక్రవారం 19, జూన్ 2026 సంపుటి :03 సంచిక :128 పేజీలు :05 వెల ₹5

# టార్గెట్ డ్రగ్స్

- మత్తు మాఫియాపై వరంగల్ డ్రగ్ కంట్రోల్ టీం సర్జికల్ స్ట్రైక్
- రూ.8.57 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం
- 403 మంది అరెస్ట్, రికార్డు స్థాయిలో కేసులు
- సీపీ సన్ ప్రీత్ సింగ్ అభినందనలు

04

పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి వినియోగం, రవాణా, సాగు, నిల్వ, సరఫరా, అక్రమ విక్రయాలను సమర్ధవంతంగా అరికట్టడంతో పాటు యువతను మాదకద్రవ్యాలు, ఇతర చెడు వ్యసనాల బారిన పడకుండా రక్షించటంలో డ్రగ్స్ కంట్రోల్ టీం పనితీరు అభినందనీయమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. ఆయన గురువారం పోలీస్ కమిషనరేట్ లో మీడియాతో మాట్లాడారు. 2024 జూలై 15న 'డ్రగ్స్ కంట్రోల్ టీమ్' అనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందం నిరంతర నిఘా, సమాచార సేకరణ, ప్రత్యేక దాడుల ద్వారా గంజాయి సంబంధిత నేరాల్లో పాల్గొనే వ్యక్తులను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో లా అండ్ ఆర్డర్ పోలీసులకు సహకరిస్తుందని తెలిపారు. - అక్షరదర్బార్, హనుమకొండ





# డేట్ ఫిక్స్

## 30న 'రైతు భరోసా' నిధుల విడుదల

- మధిర రైతు సమ్మేళనం వేదికగా రైతుల ఖాతాల్లోకి నగదు జమ
- బీపీటీ, ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ సోనాతో సహా 7 రకాల సన్నవడ్లకు బోనస్
- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రుల సమావేశంలో కీలక నిర్ణయం

05

అక్షరదర్బార్, హైదరాబాద్ : వానాకాలం పంటలకు రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రుల సమావేశం నిర్ణయించింది. ఈ నెల 30న ఖమ్మం జిల్లా మధిరలో పెద్దఎత్తున రైతుల సమ్మేళనం నిర్వహించాలని తీర్మానించింది. రైతుల సమ్మేళనం సందర్భంగా అదే వేదికగా రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేసే ప్రక్రియను ప్రారంభిస్తారు. సన్న ధాన్యానికి సంబంధించి ఏడు రకాల సన్నాలకు బోనస్ చెల్లించాలని నిర్ణయించారు. మార్కెట్‌లో ఉన్న డిమాండ్, ప్రజల వినియోగం, అధిక దిగుబడి వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం బీపీటీ –5204, ఆర్ఎన్ఆర్ –15048, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం–1638, డబ్ల్యూజీఎల్–44, కేఎన్ఎం–7715.. ఏడు రకాల సన్నాలకు బోనస్ వర్తిస్తుంది.

# అప్రమత్తత అవసరం

- ఓట్ల సవరణ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజాస్వామ్యానికే నష్టం
- ఏఐసీసీ ఇంచార్జ్, టీపీసీసీ అధ్యక్షుల పర్యటనను విజయవంతం చేయాలి
- 22న నిర్వహించే 'ఎస్ఐఆర్' అవగాహన సదస్సుకు బీఎల్ఏలు తప్పనిసరిగా హాజరుకావాలి
- కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దిశానిర్దేశం

04




### కాళేశ్వరం ఆలయ పునర్నిర్మాణం పేరిట

# రూ. 100 కోట్ల దోపిడీ కుట్ర

- నిధుల గ్యారెంటీ లేకుండా కూల్చివేతలు జరిపితే తీవ్ర పరిణామాలు
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

02





## డ్యూటీలు చేయించుకుని..
# పారితోషికంలో నిర్లక్ష్యమా?

**ఎన్నికల రెమ్యూనరేషన్ కోసం ఆరు నెలలుగా పరకాల ఆర్ఓ, ఏఆర్ఓల ఎదురుచూపులు**

అక్షర దర్బార్, పరకాల: గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల విధులు నిర్వహించిన ఆర్ఓ (రిటర్నింగ్ ఆఫీసర్), ఏఆర్ఓ (అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్)లకు చెల్లించాల్సిన రెమ్యూనరేషన్ విషయంలో పరకాల మండల అధికారుల తీరుపై ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఎన్నికలు ముగిసి దాదాపు ఆరు నెలలు గడిచినా, స్టేజ్–1 ఎన్నికల విధులు నిర్వహించిన సుమారు ఇరవై మంది ఉద్యోగులకు ఇప్పటికీ పారితోషికం అందకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనంగా మారింది. హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాల్లో ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి రెమ్యూనరేషన్ చెల్లింపులు పూర్తయినప్పటికీ, పరకాల మండలంలోనే ఈ ప్రక్రియ ఇంకా పెండింగ్‌లో ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. తమకు రావాల్సిన పారితోషికం కోసం ఉద్యోగులు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎంపీడీఓ కార్యాలయం స్పందించి పెండింగ్‌లో ఉన్న రెమ్యూనరేషన్‌ను వెంటనే విడుదల చేయాలని, జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సిబ్బందికి న్యాయం చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

# కార్మికులను పర్మినెంట్ చేయాలి

- కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి!
- మున్సిపల్ ఆఫీస్ ఎదుట సీఐటీయూ నిరసన దీక్ష
- దశలవారీ ఆందోళనలకు కఠిన హెచ్చరిక

అక్షర దర్బార్, పరకాల: మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి, నెలకు ఇరవై ఆరు వేల రూపాయల కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాత మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అరవై సంవత్సరాలు దాటిన లేదా మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రమాద బీమాతో పాటు సకాలంలో జీతాలు చెల్లించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రాకపోతే దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నెల 22న కలెక్టర్ కార్యాలయం, 29న ఎమ్మెల్యే నివాసం, 30న మంత్రి నివాసం ముందు ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ నాయకులు బొచ్చు ఐలయ్య, మంద మహేష్, కొమ్ముల మహేష్, ఒంటరి అశోక్, కోయిల సుమన్, రత్నం జీవన్, చెరుకు నాగరాజ్, సరోజన, మడికొండ వసంత, దుప్పటి తిరుమల, మడికొండ సాంబ పాల్గొన్నారు.




## కాళేశ్వరం ఆలయ పునర్నిర్మాణం పేరిట
# రూ. 100 కోట్ల దోపిడీ కుట్ర

- నిధుల గ్యారెంటీ లేకుండా కూల్చివేతలు జరిపితే తీవ్ర పరిణామాలు
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



అక్షర దర్బార్, కాళేశ్వరం: కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం పేరుతో వందల కోట్ల రూపాయలను దోచుకునేందుకు పెద్ద కుట్ర జరుగుతోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. గురువారం కాళేశ్వరంలో ఆలయ పరిసరాలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రూ. 198 కోట్ల అభివృద్ధి పనుల పేరుతో భారీ అవినీతికి తెరలేపుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి ప్రభుత్వానికి నిధుల కొరత ఉందని స్వయంగా చెబుతున్న పరిస్థితిలో, ఈ నిధులు ఎలా సమకూరుస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌ను డిమాండ్ చేశారు. ఆలయాన్ని కూల్చివేసే ముందే ఆ నిధులను భూపాలపల్లి కలెక్టర్ ఖాతాలో జమ చేయాలని, అప్పుడే పనులపై విశ్వాసం కలుగుతుందన్నారు. నిధుల హామీ లేకుండా కమీషన్ల రాజకీయాల కోసం కూల్చివేతలు చేపడితే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని పేర్కొన్నారు.



## ఉద్యమకారుడు సందెల సునీల్ కుటుంబానికి
# నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శ

**ధర్మారంలో సందెల గ్రేస్ మణి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు**

అక్షరదర్బార్, పరకాల: తెలంగాణ ఉద్యమకారుడు సందెల సునీల్ తల్లి సందెల గ్రేస్ మణి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. ధర్మారం గ్రామంలో గ్రేస్ మణి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం సందెల సునీల్‌తో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గుర్రం రఘు, చిరంజీవి, భాస్కర్, విజయ్, సందీప్, సదానందం, ఆరోగ్యం, రమేష్, మోహన్, రవి, స్వామి, పరశురాములు, బాబు పాల్గొన్నారు.

## ఆకినపల్లిలో వైభవంగా
# వేలుపమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

**అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి మండలం ఆకినపల్లి గ్రామంలో వేలుపమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ ఏకమై భక్తిశ్రద్ధలతో ఇలాంటి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ నర్సింహా రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణ రైతు సంఘం దుగ్గొండి మండల అధ్యక్షుడిగా చల్లా నరసింహారెడ్డి

**30 ఏళ్లుగా సాగుతున్న పోరాటాలకు లభించిన అరుదైన గుర్తింపు**

అక్షర దర్బార్, దుగ్గొండి : తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) అనుబంధ సంఘం దుగ్గొండి మండల అధ్యక్షుడిగా తొగర్రాయి గ్రామానికి చెందిన సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు చల్లా నరసింహారెడ్డి నియమితులయ్యారు. గత ముప్పై ఏళ్లుగా మండలంలోని సాగునీరు, విత్తనాలు మరియు రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ రైతు పక్షపాతిగా ఆయన గుర్తింపు పొందారు. నరసింహారెడ్డి సుదీర్ఘ సేవలను గుర్తించిన రైతు సంఘం ఉమ్మడి జిల్లా కమిటీ ఆయనను ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడిగా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని సాగునీటి ఇబ్బందులు, కరెంట్ కష్టాల వంటి రైతుల ప్రధాన సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రైతు సంఘాన్ని బలోపేతం చేస్తూ ముందుకు నడుస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.





## మాజీ కార్పొరేటర్ సోదా కిరణ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన మంద కృష్ణ మాదిగ

**శాలిని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ప్రగాఢ సానుభూతి**

అక్షరదర్బార్, పరకాల: వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 53వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ సోదా కిరణ్ కుమార్ సతీమణి శాలిని ఇటీవల మృతి చెందడంతో, వారి కుటుంబ సభ్యులను ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పరామర్శించారు. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాలిని మృతితో కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందని పేర్కొంటూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగి ఉండాలని సూచించారు. అనంతరం శాలిని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ బడుల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

- నిరుపేదలకు 25 శాతం ఉచిత విద్యను అందించాలి
- ఏఐఎఫ్డీఎస్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్

అక్షర దర్బార్, నర్సంపేట: రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఏఐఎఫ్డీఎస్ (అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య) వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణం ఓంకార్ భవన్‌లో మార్త నాగరాజ్ అధ్యక్షతన నిర్వహించిన నిరుపేద విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ విద్యాసంస్థలు షూ, బెల్టు, పాఠ్యపుస్తకాలు, వ్యాన్ ఫీజుల పేరుతో అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా విద్యా వ్యాపారం చేస్తున్నాయని మండిపడ్డారు. భద్రత, ఫైర్ సేఫ్టీ, సరైన మూత్రశాలలు లేని ఇరుకు గదుల పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలన్నారు. కనీస విద్యా అర్హత, బీఈడీ, టెట్ క్వాలిఫై లేని ఉపాధ్యాయులతో బోధన చేయిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలు దాటి నడుపుతున్న ప్రైవేట్ స్కూల్ వాహనాలపై ఆర్టీవో అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు రాకేష్, అజయ్, రాజు పాల్గొన్నారు.



## చిట్యాలలో ఘనంగా అంగన్‌వాడీ 'బడిబాట'

**చిన్నారుల తల్లులతో కలిసి ఉత్సాహంగా ర్యాలీ**

అక్షర దర్బార్, చిట్యాల: చిట్యాల మండల కేంద్రంలోని అంగన్‌వాడీ ఒకటో నెంబర్ సెంటర్ పరిధిలో అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ చింతల సంధ్యారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో చిన్నారులు తమ తల్లిదండ్రులతో కలిసి వీధుల్లో ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల శారీరక, మానసిక వికాసానికి అవసరమైన పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో కూడిన నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. పసిపిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది పడేలా ప్రతీ ఒక్కరూ తమ పిల్లలను అంగన్‌వాడీ పాఠశాలలకే పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వి భాగ్యలక్ష్మి , టి సుజాత, డి జ్యోతి, ఆయాలు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలి

- కలెక్టర్ రాహుల్ శర్మ
- చల్లగరిగ హైస్కూల్‌ను పరిశీలించి..
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్




అక్షర దర్బార్, చిట్యాల : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్) శాతాన్ని గణనీయంగా పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం ఆయన చిట్యాల మండలం చల్లగరిగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాలలోని తరగతి గదులను, మధ్యాహ్న భోజన శాలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలో మౌలిక వసతులు అద్భుతంగా ఉన్నాయని, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి కింద కూర్చుని మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి విద్యా నైపుణ్యాలను పరిశీలించారు. విద్యార్థులంతా బాగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, పఠనాశక్తి పెంపొందించేందుకు లైబ్రరీ పుస్తకాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, తహసీల్దార్ వసంత రావు, ఎంపీడీఓ జయశ్రీ, ఎంఈఓ రఘుపతి, సర్పంచ్ జంపయ్య పాల్గొన్నారు.

## బాలాలయం వద్దనే కాలసర్ప, శని దోష పూజలు

- దర్శనాలు ప్రారంభం!
- కాళేశ్వరంలో నిరంతరాయంగా నిత్య కైంకర్యాలు
- అపోహలు నమ్మవద్దన్న ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ



అక్షర ధర్భర్, కాళేశ్వరం: శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో, నూతనంగా ఏర్పాటు చేసిన ఆది ముక్తీశ్వర స్వామి బాలాలయంలో విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ అనంతరం భక్తులకు స్వామివారి దర్శనాలు యథావిధిగా ప్రారంభమైనట్లు ఆలయ ప్రధాన అర్చకుడు పలకంటి ఫణీంద్ర శర్మ తెలిపారు. ఆలయంలో గతంలో మాదిరిగానే అన్ని రకాల పూజా కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. ముఖ్యంగా భక్తులు భారీగా తరలివచ్చే కాలసర్ప దోష నివారణ పూజలు, శని దోష పూజలు, అక్షరాభ్యాసం, సహస్రనామ అర్చనలు, ప్రత్యేక సంకల్ప పూజలు తదితర సేవలన్నీ ప్రస్తుతం ఆది ముక్తీశ్వర స్వామి బాలాలయం వద్దనే విధిగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కేవలం అభిషేక పూజలు మాత్రమే తాత్కాలికంగా నిలిపివేసినప్పటికీ, మిగతా అన్ని నిత్య సేవలు మరియు కైంకర్యాలు యథావిధిగా కొనసాగుతున్నాయన్నారు. పునర్నిర్మాణ పనుల కారణంగా ప్రత్యేక పూజలు, దర్శనాలు నిలిచిపోయాయని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ఆలయ అధికారుల సూచనలను మాత్రమే విశ్వసించి, బాలాలయంలో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవచ్చని ఆలయ అధికారులు స్పష్టం చేశారు.

## వరంగల్ వాయిస్ ఎడిటర్ కేశవమూర్తికి గ్రామస్తుల ఘన సన్మానం

**టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా గెలుపొందడంపై హర్షం**



అక్షర దర్బార్, శాయంపేట : తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా భారీ మెజారిటీతో గెలుపొందిన వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తిని ఆయన స్వగ్రామమైన గట్లకానిపర్తికి చెందిన మిత్రులు, సన్నిహితులు ఘనంగా సత్కరించారు. హనుమకొండలోని పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్‌గా, రచయితగా అంచలంచెలుగా ఎదిగి, రాష్ట్ర ప్రభుత్వ అవార్డులు పొందిన కేశవమూర్తి తమ గ్రామానికి గర్వకారణంగా నిలిచారని గ్రామస్థులు కొనియాడారు. ఈ సందర్భంగా గడ్డం కేశవమూర్తి మాట్లాడుతూ.. పుట్టిన ఊరి ప్రజలకు ఏ అవసరం వచ్చినా, ఎలాంటి సమస్య ఎదురైనా సహాయం చేయడానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మార్త బిక్షపతి, అనంతుల సారంగపాణి, బొమ్మకంటి ముత్యాలు, బత్తిని ఎల్లగౌడ్, పబ్బతి నాగభూషణం, అశోక్ కుమార్, దిడ్డి నాగభూషణం, బొట్ల నాగరాజు, బొమ్మకంటి కమలాకర్, నరెడ్ల రాంబాబు పాల్గొన్నారు.

అక్షర దర్బార్

# టార్గెట్ డ్రగ్స్

- మత్తు మాఫియాపై వరంగల్ డ్రగ్ కంట్రోల్ టీం సర్జికల్ స్ట్రైక్
- రూ.8.57 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం
- 403 మంది అరెస్ట్, రికార్డు స్థాయిలో కేసులు
- సీపీ సన్ ప్రీత్ సింగ్ అభినందనలు

అక్షరదర్బార్, హనుమకొండ: పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి వినియోగం, రవాణా, సాగు, నిల్వ, సరఫరా, అక్రమ విక్రయాలను సమర్థవంతంగా అరికట్టడంతో పాటు యువతను మాదకద్రవ్యాలు, ఇతర చెడు వ్యసనాల బారిన పడకుండా రక్షించటంలో డ్రగ్స్ కంట్రోల్ టీం పనితీరు అభినందనీయమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. ఆయన గురువారం పోలీస్ కమిషనరేట్ లో మీడియాతో మాట్లాడారు. 2024 జూలై 15న 'డ్రగ్స్ కంట్రోల్ టీమ్' అనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందం నిరంతర నిఘా, సమాచార సేకరణ, ప్రత్యేక దాడుల ద్వారా గంజాయి సంబంధిత నేరాల్లో పాల్గొనే వ్యక్తులను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో లా అండ్ ఆర్డర్ పోలీసులకు సహకరిస్తుందని తెలిపారు. మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, వాటికి సంబంధించిన చట్టపరమైన శిక్షలపై విద్యార్థులు, ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని చెప్పారు. గంజాయి సాగు, రవాణా, నిల్వ, సరఫరా లేదా అక్రమ విక్రయాలకు సంబంధించిన విశ్వసనీయ సమాచారాన్ని 8712685299, 8712584473 ఫోన్ నంబర్ల ద్వారా పోలీసులకు అందించి ప్రజలు సహకరించాలని కోరారు. సమాచారదాతల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడుతూ, మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణమే ప్రధాన లక్ష్యంగా డ్రగ్స్ కంట్రోల్ టీమ్ పనిచేస్తోందని అన్నారు.



### టీం సాధించిన ఫలితాలు

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు డ్రగ్స్ కంట్రోల్ టీమ్ 2024 జూలై 15 నుంచి ఈనెల 16 వరకు చేపట్టిన చర్యల్లో గణనీయమైన ఫలితాలు సాధించిందని చెప్పారు. నమోదైన మొత్తం కేసులు 192, కేసుల్లో ప్రమేయం ఉన్న మొత్తం వ్యక్తులు 403 మంది, స్వాధీనం చేసుకున్న గంజాయి 1,241.110 కిలోగ్రాములు, గంజాయి మొక్కలు 7, ఓపియం 1.530 కిలోగ్రాములు, బ్రౌన్ షుగర్ 0.2 గ్రాములు, హష్ీష్ ఆయిల్ 22.4 లీటర్లు, గంజాయి చాక్లెట్లు 251 అని, స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల మొత్తం విలువ రూ.8,57,90,978 అని వెల్లడించారు. నగదు రూ.2,15,500, మొబైల్ ఫోన్లు 601, ద్విచక్ర వాహనాలు 63, ఆటోలు 6, కార్లు 8 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ధూమపాన వ్యసనానికి గురైన 435 మంది వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించినట్లు చెప్పారు.

### నిషేధిత మందుల అక్రమ విక్రయాలపై చర్యలు

వైద్యుల చెల్లుబాటు అయ్యే ప్రిస్క్రిప్షన్ లేకుండా నియంత్రిత మాత్రలను అక్రమంగా విక్రయిస్తున్న మెడికల్ షాపులపై దాడులు నిర్వహించి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరిగింది. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, విద్యాసంస్థలు వంటి రద్దీ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించబడ్డాయి. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో 100 గజాల పరిధిలో ఉన్న పాన్ షాపులు, కిరాణ దుకాణాలపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్‌లు చేపట్టి, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తుల అక్రమ విక్రయాలను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ తనిఖీలు నార్కోటిక్ డిటెక్షన్ డాగ్స్ సహాయంతో నిర్వహించబడగా, మాదకద్రవ్యాల నియంత్రణలో మరింత సమర్థవంతమైన ఫలితాలు సాధించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని సీపీ చెప్పారు.



# ప్రభుత్వ బడులే విద్యకు బలమైన పునాది

- స్వంత ఖర్చులతో వాటర్ ప్యూరిఫైయర్
- పరకాల మండల ప్రాథమిక పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేసిన కౌన్సిలర్ కొక్కిరాల దీప్తి

అక్షరదర్బార్, పరకాల : నిరుపేద విద్యార్థుల చదువులకు ప్రభుత్వ పాఠశాలలే అత్యంత బలమైన పునాది అని, వాటిని పరిరక్షించుకోవడం సమాజంలోని ప్రతీ ఒక్కరి బాధ్యత అని 14వ వార్డు కౌన్సిలర్ కొక్కిరాల దీప్తి రాకేష్‌రావు పేర్కొన్నారు. స్థానిక మండల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మడికొండ విజయ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ప్రైవేట్ బడుల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన బోధన అందుబాటులో ఉందన్నారు. స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు తన సొంత ఖర్చులతో వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ బడుల అభ్యున్నతికి ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు బాసని లత, జూనియర్ అసిస్టెంట్ గీత, సీఆర్‌పీ రఘుబాబు, అంగన్‌వాడీ టీచర్లు రజిత, అంజుమ్ బేగం పాల్గొన్నారు.

# అభయహస్తం సొమ్ముల కోసం మహిళల రెండేళ్ల ఎదురుచూపులు

- కాంగ్రెస్ సర్కార్ హామీపై లబ్ధిదారుల్లో నిరాశ
- ఆన్‌లైన్ డేటాతో సెర్ప్ అధికారుల సిద్ధం

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : గతంలో స్వశక్తి సంఘాల మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులను తాము అధికారంలోకి రాగానే వడ్డీతో సహా చెల్లిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, దాదాపు రెండేళ్లు గడుస్తున్నా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయకపోవడంతో మహిళల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. పొదుపు సంఘాల్లో ఉండి 18 నుండి 60 ఏళ్ల లోపు వయస్సు గల మహిళలతో 2009లో ఈ పథకాన్ని ప్రారంభించారు. సభ్యులు ఏటా 365 రూపాయలు చెల్లిస్తే ప్రభుత్వం అంతే మొత్తాన్ని జమ చేసేది. 60 ఏళ్లు నిండిన వృద్ధులకు ఐదేళ్ల పాటు నెలకు 500 రూపాయల చొప్పున పింఛను ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆసరా పింఛన్లను 2000 రూపాయలకు పెంచడంతో ఈ పథకం మూలనపడింది. తాము కట్టిన సొమ్ము వడ్డీతో సహా ఇస్తామని ప్రస్తుత ప్రభుత్వం చెప్పినా ఇంతవరకు ఊసే లేదని మహిళలు ఆందోళన చెందుతున్నారు. కాగా, ఇప్పటికే లబ్ధిదారుల వివరాలను, చనిపోయిన వారి కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాగానే లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని సెర్ప్ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సొమ్మును తిరిగి ఇవ్వాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.



# అప్రమత్తత అవసరం

- ఓట్ల సవరణ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజాస్వామ్యానికే నష్టం
- ఏఐసీసీ ఇంచార్జ్, టీపీసీసీ అధ్యక్షుల పర్యటనను విజయవంతం చేయాలి
- 22న నిర్వహించే 'ఎస్ఐఆర్' అవగాహన సదస్సుకు బీఎల్ఏలు తప్పనిసరిగా హాజరుకావాలి
- కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దిశానిర్దేశం

అక్షరదర్బార్, హనుమకొండ: ఈ నెల 22న హనుమకొండలో నిర్వహించనున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటర్ల జాబితా సవరణ అవగాహన సదస్సును విజయవంతం చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు ఏఐసీసీ, టీపీసీసీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.





గురువారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ అత్యంత కీలకమైందని, ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కీలక బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 22న జరగనున్న అవగాహన సదస్సుకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని అన్ని బూత్‌లకు చెందిన బీఎల్ఏలు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన సూచించారు.

### 25 నుంచి ఇంటింటికీ కార్యక్రమం

ఈ నెల 25వ తేదీ నుంచి బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం చేపట్టనున్న నేపథ్యంలో, పార్టీ బీఎల్ఏలు కూడా వారితో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఇంటిని సందర్శించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, టీపీసీసీ జనరల్ సెక్రటరీలు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈవీ శ్రీనివాస్ రావు, టీపీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్ రావు, కుచన రవళి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ అరూరి సాంబయ్య, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనలో 'వికసిత్ భారత్' విప్లవం

- రూ.99,446 కోట్ల బడ్జెట్‌తో ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- నేడు ప్రధాని మోదీ చేతుల మీదుగా రూ.2,400 కోట్ల ప్రోత్సాహకాల విడుదల
- వరంగల్ రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ వైడీ శ్రీనివాస్ వెల్లడి



అక్షరదర్బార్, హనుమకొండ: దేశంలో ఉపాధి అవకాశాల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కీలక పాత్ర పోషించనుందని వరంగల్ రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ వైడీ శ్రీనివాస్ తెలిపారు. గురువారం హనుమకొండ దర్గా రోడ్డులోని ఈపీఎఫ్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 19న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ పథకానికి సంబంధించిన జాతీయ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా సుమారు రూ.2,400 కోట్ల ప్రోత్సాహకాలు జమ చేయనున్నట్లు చెప్పారు.

### నేడు హనుమకొండలో ప్రాంతీయ కార్యక్రమం

దేశవ్యాప్తంగా 200 ప్రధాన కేంద్రాల్లో ఒకేసారి ప్రాంతీయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైడీ శ్రీనివాస్ తెలిపారు. వరంగల్ రీజినల్ కార్యాలయ పరిధిలో హనుమకొండ నక్కలగుట్ట అదాలత్ సర్కిల్ సమీపంలోని ఏకశిల బ్యాంక్వెట్ హాల్‌లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయ్, డాక్టర్ సత్య శారద హాజరుకానున్నట్లు తెలిపారు.

### రూ.99,446 కోట్ల భారీ కేటాయింపు

వ్యవస్థీకృత రంగంలో తొలిసారి ఉద్యోగాల్లో చేరే యువతకు మద్దతు ఇవ్వడంతో పాటు అదనపు ఉపాధి కల్పించే యజమానులను ప్రోత్సహించేందుకు ఈ పథకాన్ని రూపొందించినట్లు వైడీ శ్రీనివాస్ తెలిపారు. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.99,446 కోట్ల నిధులు కేటాయించిందని, రెండేళ్లలో 3.5 కోట్లకు పైగా అదనపు ఉద్యోగాల సృష్టి, 1.92 కోట్ల మంది యువతను అధికారిక ఉపాధి రంగంలోకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు చెప్పారు.

### రూ.136.32 కోట్ల లబ్ధి

తెలంగాణలో ఈ పథకం అమలుతో గణనీయమైన ఫలితాలు నమోదయ్యాయని వైడీ శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 57,544 మంది ఉద్యోగులకు రూ.30.72 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమయ్యాయని వెల్లడించారు. అదనపు ఉపాధి కల్పించిన 3,674 మంది యజమానులకు రూ.105.60 కోట్ల ప్రోత్సాహకాలు అందినట్లు చెప్పారు. మొత్తంగా తెలంగాణలో 61,218 మంది లబ్ధిదారులకు రూ.136.32 కోట్ల మేర ప్రయోజనం చేకూరినట్లు వివరించారు.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

- వేలాది మంది నిరుపేదలకు వెలుగు

అక్షర దర్బార్, ములుగు : ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న కార్యాలయంలో నిర్వహించిన 29వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరానికి జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వృద్ధులు, నిరుపేదలు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్య నిపుణుల బృందం బాధితులకు పరీక్షలు నిర్వహించి, కంటి శుక్లాల ఆపరేషన్లు అవసరమైన రోగులను ఉచిత సర్జరీల కోసం ప్రత్యేక బస్సుల్లో హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. గత రెండున్నర సంవత్సరాలుగా స్వంత నిధులతోనే ఈ శిబిరాలను నిరంతరాయంగా నిర్వహిస్తూ, నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్న భూక్య జంపన్న నిజమైన ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందుతున్నారని, గతంలో అమలైన 'కంటి వెలుగు' స్ఫూర్తిని కొనసాగిస్తున్నారని స్థానికులు కొనియాడారు.

# డేట్ ఫిక్స్

## 30న 'రైతు భరోసా' నిధుల విడుదల

- మధిర రైతు సమ్మేళనం వేదికగా రైతుల ఖాతాల్లోకి నగదు జమ
- బీపీటీ, ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ సోనాతో సహా 7 రకాల సన్నవడ్లకు బోనస్
- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రుల సమావేశంలో కీలక నిర్ణయం



అక్షరదర్బార్, హైదరాబాద్ : వానాకాలం పంటలకు రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రుల సమావేశం నిర్ణయించింది. ఈ నెల 30న ఖమ్మం జిల్లా మధిరలో పెద్దఎత్తున రైతుల సమ్మేళనం నిర్వహించాలని తీర్మానించింది. రైతుల సమ్మేళనం సందర్భంగా అదే వేదికగా రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేసే ప్రక్రియను ప్రారంభిస్తారు. సన్న ధాన్యానికి సంబంధించి ఏడు రకాల సన్నాలకు బోనస్ చెల్లించాలని నిర్ణయించారు. మార్కెట్‌లో ఉన్న డిమాండ్, ప్రజల వినియోగం, అధిక దిగుబడి వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం బీపీటీ –5204, ఆర్ఎన్ఆర్ –15048, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం–1638, డబ్ల్యూజీఎల్–44, కేఎన్ఎం–7715.. ఏడు రకాల సన్నాలకు బోనస్ వర్తిస్తుంది.

### రికార్డు స్థాయిలో ధాన్యం..

రాష్ట్రంలో రైతులు ఈ ఏడాది దేశంలోనే రికార్డు స్థాయిలో అత్యధిక ధాన్యం పండించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సీజన్‌లో ప్రభుత్వం రికార్డు స్థాయిలో ఇప్పటికే దాదాపు 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. సమావేశం అనంతరం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ధనసరి అనసూయ సీతక్క మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ నుంచి తక్కువ ధాన్యాన్ని సేకరించటంపై మంత్రుల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రంలో పండించిన మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

### త్వరలో ఢిల్లీకి..

వానాకాలం సీజన్ కు రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని సమావేశం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రైతులు ఇబ్బంది పడకుండా ఎరువుల కోటాను విడుదల చేయాలని ఇప్పటికే పలుమార్లు కేంద్రానికి లేఖలు రాశారు. వెంటనే ఎరువుల కోటాను విడుదల చేయాలని కోరుతూ త్వరలో ఢిల్లీకి వెళ్లి మరోసారి కేంద్రాన్ని విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. తెలంగాణలోని రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ కంపెనీలో ఉత్పత్తి అవుతున్న యూరియాలో అత్యధిక కోటా రాష్ట్రానికే కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది.

# పాత వాటర్ ట్యాంక్‌పై గుర్తుతెలియని అస్థిపంజరం

- పల్లెల్లో కలకలం
- సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్న వీడియోలు
- ఆందోళనలో గ్రామస్తులు



అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండల పరిధిలోని ఓ గ్రామంలో చాలా కాలంగా నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్‌పై గుర్తుతెలియని ఒక పెద్ద జీవికి సంబంధించిన అస్థిపంజరం కనిపించడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ట్యాంక్‌పైకి వెళ్లేందుకు మెట్లు కానీ, నిచ్చెన కానీ లేకపోవడంతో అది ఎవరూ పట్టించుకోకుండా వదిలేశారు. అయితే ఇటీవల ట్యాంక్‌పైకి వెళ్లేందుకు కొత్తగా ఇనుప నిచ్చెన ఏర్పాటు చేయడంతో, కొందరు యువకులు పైకి వెళ్లి చూడగా అక్కడ ఒక పెద్ద జీవి అస్థిపంజరం కనిపించింది. గతంలో పైభాగానికి చేరిన ఏదైనా జంతువు తిరిగి కిందకు దిగలేక అక్కడే మృతి చెంది, కాలక్రమేణా అస్థిపంజరంగా మారి ఉండవచ్చని భావిస్తున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు వాట్సాప్ గ్రూపుల్లో విస్తృతంగా వైరల్ కావడంతో స్థానికులు భయాందోళనలు వ్యక్తంచేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి అది ఏ జీవిదనే వివరాలను వెలికితీయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# నేటి నుంచి 'యూరియా యాప్' ద్వారానే ఎరువుల పంపిణీ

### పరకాల రైతు వేదికలో వాలంటీర్లకు, రైతులకు అవగాహన సదస్సు

అక్షరదర్బార్, పరకాల : పరకాల మండల రైతు వేదికలో వివిధ సొసైటీల ప్రతినిధులు, ఎరువుల దుకాణాల వాలంటీర్లు మరియు రైతులకు యూరియా యాప్ సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పరకాల మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. శుక్రవారం నుండి మండలంలో యూరియా విక్రయాలన్నీ పూర్తిగా ఈ యాప్ ద్వారానే చేపట్టనున్నట్లు వెల్లడించారు. రైతులకు అవసరమైన మేర యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు తమ సాగు వివరాలను యాప్‌లో నమోదు చేసుకుని ముందస్తుగా బుక్ చేసుకోవాలని సూచించారు. ప్రతీ గ్రామంలో వాలంటీర్లు, రైతు వేదికల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవో), సొసైటీల వద్ద వాలంటీర్లు అందుబాటులో ఉండి రైతులకు యూరియా కొనుగోలు ప్రక్రియలో పూర్తి సహాయం అందిస్తారని వివరించారు.

